

ప్రజావాణి కి 76 ఫిర్యాదులు :కలెక్టర్

నవతెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో మాదిరిగానే మండల స్థాయిలో కూడా ప్రతి సోమ వారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ మండల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో తహసీల్దారులు, ఎంపీడీవోలు ప్రజల వద్దనుండీ పిర్యాదులను సీస్వీకరించడమే కాకుండా వాటిని సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీవో అనిల్ కుమార్ ,డి ఆర్ డి ఓ యాదయ్య ,జెడ్పి సీఈవో జ్యోతి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 14 ఫిబ్రవరి 2023

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని బోయిన్పల్లి, మున్నూరు గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మొత్తం 297 మందికి పరిశీలన నిర్వహించగా 63 మందికి అద్దాలు పంపిణీ చేశామని డాక్టర్ మణి ప్రియ తెలిపారు. ప్రజలందరూ కూడా కంటి వెలుగులో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందరితో నివారణ కోసం గ్రామీణ ప్రాంతాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకు వచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ కుమార్, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య ,మరియమ్మ, పారిజాత, గీత, తిరుపతమ్మ, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు కంటి వెలుగు సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం.. ప్రేమికులకు వరం

- ప్రియ సందేశం.. వాట్సాప్ ప్రేమాయణం!
- ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న వారిని ప్రభుత్వమే అదుకొవాలి
- నేడు ప్రేమికుల దినోత్సవం

ప్రేమ ఒక మధుర అనుభూతి... యుక్త వయసు వారి నుంచి శేష జీవితం గడిపేవారు కూడా ప్రేమే లక్ష్యంగా జీవనం. మారుతున్న రోజులు కట్టుబాటుల మధ్య ప్రేమికులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్ ఉపయోగ సాధనాలు. అందులో ప్రధానమైనది వాట్సాప్. ప్రేమికుల రోజు ప్రత్యేక కథనం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ /ఆత్మకూరు

ప్రేమికుల దినోత్సవంగా చెప్పుకునే ఈ రోజున ప్రియమైన వారికి తమ మనసులోని ప్రేమను, భావాలను వివిధ మార్గాల ద్వారా తెలియజేస్తూ ఆకట్టుకుంటుంటారు. అయితే ఈ ప్రేమికుల రోజున మనం రోజూ వాడే వాట్సాప్ ద్వారా మీ మనసులోని భావాలను మీ ప్రియమైన వారితో పంచుకోండి. ఇందు కోసం వాట్సాప్‌లో చాలా ఫీచర్లు ఉపయోగపడుతున్నాయి.

డిజిటల్ అవతార్స్: వాట్సాప్‌లో డిజిటల్ అవతార్స్‌ను మీకు నచ్చినట్టుగా క్రియేట్ చేసుకునే ఆప్షన్ ఉంది. వీటిని మీ అభిరుచిగా తగినట్టుగా మీ వ్యక్తిత్వాన్ని, మనసును తెలియజేసేలా రూపొందించి మీ ప్రియమైనవారితో సంభాషణల్లో ఉపయోగించుకోవడానికి వీలుంది.

పిన్‌చాట్: ఈ పిన్‌చాట్ ఫీచర్‌తో మీ ఫేవరెట్ సంభాషణలను ఇన్‌స్టంట్‌గా పిన్ చేసి పెట్టుకోవచ్చు. ఆండ్రాయిడ్ యూజర్లు తమ ఫేవరెట్ చాట్‌ను హెూల్డ్ చేసి పట్టుకుంటే పిన్‌చాట్ ట్యాబ్ క్రియేట్ అవుతుంది. అదే ఐఫోన్ యూజర్లు అయితే చాట్‌ను కుడివైపునకు స్వైప్ చేసే పిన్ ఆప్షన్ వస్తుంది.

ఎమోజీలు: అవతలివారు పంపించే సందేశాలకు ప్రతిస్పందించడానికి ఎమోజీలకు మించిన సులువైన మార్గం లేదు. ఎమోజీలంటే కేవలం థంబ్సప్ వంటి చిహ్నాలే కాదు. అర్థవంతమైన ఎమోజీలను పంపి ఎదుటివారి మనసును ఇట్టే ఆకట్టుకోవచ్చు.

స్టేటస్ అప్‌డేట్లు: వాట్సాప్ స్టేటస్ గురించి మనందరికీ తెలుసు. అయితే కాస్త విభిన్నంగా ఆలోచిస్తే మీ మనసు ఎదుటివారికి అర్థమయ్యేలా వీడియోలు, సౌండ్లు, టెక్ట్స్, జిఫ్స్ ద్వారా తెలియజేయచ్చు. ఇవి 24 గంటలపాటు అలాగే ఉంటాయి.

వాయిస్ మెసేజ్‌లు: ఎదుటివారిలో సంభాషణల్లో వాయిస్ మెసేజ్‌లు కీలక పాత్ర పోషిస్తాయి. మీలోని భావాలను మీకు అత్యంత ప్రియమైనవారికి స్వయంగా మీ స్వరంతోనే వినిపించండి. వారిని ఇవి కచ్చికంగా ఆకట్టుకుంటాయి.

కస్టమ్ నోటిఫికేషన్స్: ఇది చాలా ఆసక్తికర ఆప్షన్. ప్రియమైన వారి దగ్గర నుంచి కాల్స్ లేదా సందేశాల కోసం ఎదురు చూసేవారికి ఇది చాలా బాగా ఉపయోగపడుతుంది. వారి కాంటాక్ట్ ఇన్‌ఫోపై క్లిక్ చేసి ప్రత్యేకమైన అలర్ట్ టోన్‌ను సెట్ చేసుకోవచ్చు.

లైవ్ లొకేషన్: ప్రియమైన వారి భద్రత, ఒకరి పట్ల మరొకరికి ఉన్న బాధ్యతను ఈ ఆప్షన్ తెలియజేస్తుంది. తెలియని ప్రదేశంలో ఉన్నప్పుడు దీని సాయంతో ఒకరినొకరు కలుసుకోవచ్చు.

పోల్స్: ఈ ప్రత్యేకమైన రోజున మీ ప్రియమైన వారికి ఎలాంటి బహుమతులు ఇస్తే బాగుంటుందో తెలియక తికమకపడుతుంటారు. ఇలాంటి పరిస్థితిలో ఉన్నప్పుడు ఈ వాట్సాప్ పోల్ ఫీచర్‌ను మీరు ఉపయోగించుకుని మీ స్నేహితుల సలహాలు కోరవచ్చు

ప్రభుత్వ ప్రోత్సాహం : ప్రేమించి పెళ్లి చేసుకొని మీరు కుటుంబాలకు దూరంగా ఉంటున్న జంటలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి సురేష్ కోరారు. ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి రంగాలలో అవకాశాలు ఇవ్వడం ఆర్థిక సాయం అందించడం వారికి తమ అండగా నిలవడం ప్రభుత్వ చేయవలసిన పాత్ర అని వారు తెలిపారు.

ఒకరిని ఒకరూ అర్థం చేసుకుని బతుకుతున్నాం.

వీరు ఇద్దరూ పీడీఎస్‌యూ ఉద్యమంలో పనిచేస్తూ ఇద్దరూ ఒకరిని ఒకరూ అర్థం చేసుకుని స్టేజ్ మ్యారేజ్ కులాంతర వివాహం డిసెంబర్ 10న 2001లో పెళ్లి చేసుకున్నారు. ప్రేమ పెళ్లి వేరు కాదని స్త్రీ, పురుషులు వేరు కాదని సమానమే నమ్మే వాళ్ళమని తెలిపారు. ప్రస్తుతం వారికి ఇద్దరు కుమారులు. అరుణ్‌కుమార్ ప్రజా ఉద్యమాల్లో ఉంటూ వివిధ ప్రజా సంఘాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అరుణ్ కుమార్- విజయలక్ష్మి..

ఖాజా ఆర్టీసీ ఉద్యోగం చేస్తున్నాడు.

కుల మతాలు వేరైనా కులాంతర వివాహం 2007లో చేసుకోవడం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ప్రస్తుతం ఖాజా ఆర్టీసీ ఉద్యోగం చేస్తున్నాడు.

ఖాజా, దివ్య (సానియా బేగం)

కులాలు వేరైనా జీవనం ఒక్కటే ..

కులాలు వేరైనా కులాంతర వివాహం 2007లో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. ప్రస్తుతం శ్రీనివాసులు వెలుగు ప్రాజెక్ట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఉమాదేవి గృహిణిగా సహజీవనం కొనసాగిస్తున్నది.

శ్రీనివాసులు - ఉమాదేవి

ఇష్టంతో కలిసిన మనసులు

కులమతాలు వేరైనా మనసులు ముడిపడి ఇష్టపడి 2016లో కులాంతర వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం వీరికి ఇద్దరు పిల్లలు. వడ్ల రాజు వెల్డింగ్ పని చేస్తూ షహీద గృహిణిగా విధులు నిర్వహిస్తూ సహజీవనం కొనసాగుతున్నారు.

వడ్లరాజు - షాహిన్

కుల, మతాలు వద్దు మంచి మనస్సు ..

వీరు కుల, మతాలు వేరైనా మనసులు ముడిపడి ఒకరికొకరు అర్థం చేసుకుని ఇద్దరూ ఇష్ట ప్రకారం కులాంతర వివాహం చేసుకున్నారు .వీరికి ఇద్దరు పిల్లలు. రాజు ప్రస్తుతం వ్యాపారం చేస్తూ సహిదా గృహిణిగా ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.

దావీదు రాజు , హీనా బేగం

12 నుండి ఫైనాన్షియల్ లిటరసీ వీక్

మహబూబ్ నగర్ : ప్రజలలో సరైన ఆర్థిక వ్యవహారాల నిర్వహణ విషయమై అవగాహన కల్పించేందుకుగాను ఈనెల 12 నుండి ఫైనాన్షియల్ లిట్రసి వీక్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ తెలిపారు. ఫైనాన్షియల్ లిటరసీ వీక్ పై రూపొందించిన గోడపత్రికను అయన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. అంతేకాక ఆర్థిక వ్యవహారాల నిర్వహణపై ఆర్బిఐ రూపొందించిన షార్ట్ ఫిలిమ్ ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో ఆర్థిక నిర్వహణ పట్ల అవగాహన కల్పించినట్లయితే వారి రోజువారి ఆర్థిక వ్యవహారాలతో పాటు, భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలు పటిష్టంగా ఉంటాయని తెలిపారు .ఇందులో భాగంగానే ఆర్బిఐ దేశవ్యాప్తంగా సరైన ఆర్థిక వ్యవహారాల నిర్వహణ విషయమై లిటరసీ వీక్ పేరుతో అవగాహన కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయమై జిల్లా కేంద్రంలో ఆదివారం 2 కె వాక్ సైతం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు లిటరసీ వీక్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు,రెవెన్యూ అదనపు కలెక్టర్ కె .సీతారామారావు,ఎల్ డి ఎం కే.భాస్కర్, ఆర్డిఓఅనిల్ కుమార్ ,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,డిఆర్‌డిఓ యాదయ్య, జెడ్పిసిఈ ఓ జ్యోతి, బ్యాంక్ అధికారులు, జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులు ప్రారంభం

మిడ్జిల్ : మండలంలోని రాణి పేట గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుండి 3 లక్షల రూపాయలతోటి అండర్ డ్రైనేజీ పనులను సర్పంచ్ నిరంజన్ ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు సుదర్శన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులు సీసీ రోడ్లు పూర్తిచేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికి ముందుంటామని రాజకీయాలకతీతంగా అన్ని వార్డులు అభివృద్ధి చేస్తామన్నారు. పజలు కూడా పనిచేసే ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు సలీం వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

15న సేవాలాల్ మహారాజ్ జయంతి

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని కొత్రతండా గ్రామపంచాయతీలోని బదిలి తండాలో గౌటన్ పొలంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించుటకు జెసీబీతో మొరం కొట్టించి లెవెలింగ్ చేపించారు. ప్రదేశంలో ఫిబ్రవరి 15న శ్రీ సంత్ సెవాలాల్ జయంతిని కొత్ర తండా గ్రామపంచాయతీ తరఫున బదిలి తాండ మరియు కొత్ర తండా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవుజా నాయక్, సంగ్య నాయక్, గన్య నాయక్ సోమ్లా నాయక్ వార్డు మెంబర్ చందర్, నర్సింహా, పాండు, సురేష్, హరి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో పంచాయతీ కార్మికురాలు మృతి

బాలానగర్ : బాలానగర్ గ్రామ పంచాయతీ సిబ్బంది(గతంలో) కారూరి బాలమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.ప్రస్తుతం వారి కుటుంబ సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బంది గా పని చేస్తున్నారు. మృతురాలు బాలమ్మ ఎన్నో సంవస్సరాలు గ్రామ పంచాయతీ వర్కర్ గా సేవలు అందిం చిందన్నారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ శ్రీమతి విజయ లక్ష్మి తిరుపతి వెంటనే ఆమె ఇంటికి వెళ్ళి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులకు ఓదార్చి...మృతురాలి అంతక్రియల కోసం 5 వేల ఆర్థిక సహాయం అందించారు.

ఆజాద్ అమృత్ విజేతకు మంత్రి అభినందనలు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ఆజాదీ కా అమృత మహోత్సవ్ రాష్ట్ర స్థాయి రంగోలి పోటీల్లో రెండవ బహుమతి సాధించిన నారాయణపేట చిట్టం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ డిగ్రీ విద్యార్థి ఎ. చెన్నయ్యను రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక క్రీడలు యువజన సర్వీసులు సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. సోమవారం నాడు మహబూబ్ నగర్ లోని తమ క్యాంప్ కార్యాలయంలో ప్రశంసా పత్రం, జ్ఞాపికను చెన్నయ్యకు మంత్రి అందచేశారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం అధ్యాపకులు వినోద్, అర్జున్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

కాలుష్య పరిశ్రమను మూసివేయాలని ధర్నా



బాలానగర్ : మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని గుండేడి గ్రామంలో గల మహావీర్ పరిశ్రమను మూసివేయాలని డిమాండ్ చేశారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి . నేరేళ్లపల్లి ఎంపీటీసీ లింగు నాయక్ గుండేడి గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి మండల టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి సోమవారం కేటు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్య పరిశ్రమలు మాకు వద్దు కాలుష్య పరిశ్రమలు ఇక్కడి నుండి తొలగించాలన్నారు. అనంతరం ఈ పరిశ్రమను మూసి వేయాలని వారన్నారు గతంలో గుండేడు గ్రామస్తులు రైతులు హైదరా బాద్ మహబూబ్‌నగర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు ఫిర్యాదు చేసినప్పటికీ మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తున్నారని దీనిని మూసివేయాలని వారి డిమాండ్ చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామ పంచాయతీలో బుర్ర లింగయ్య(60) ప్రమాదవశాత్తు మరణించారు. మృతికి సంతాపం తెలిపిన యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి . అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు, కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, రాజాపూర్ మండల యూత్ వింగ్ అధ్యక్షులు బంగారి వెంకటేష్, మాలగలచంద్రయ్య, పోలేపల్లి నర్సిములు, వర్డ్ సభ్యులు నర్సిములు, కావాలి రాజు, చంద్రయ్య, నర్సిములు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను డీసీసీబీ చైర్మన్ పరామర్శ

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని పెద్దవార్వాల్ గ్రామంలో సోమవారంఈడిగి శాంతయ్యగౌడ్ అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న డీసీసీబీ చైర్మన్ మనోహర్ రెడ్డి వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటామని మనోధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,చెన్నారెడ్డి,గోపాల్ కాశీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జక్లపల్లి గ్రామానికి చెందిన బాలయ్య సోమవారం అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల మరణించిన కోట్ల జయమ్మ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ కాంతమ్మ, బాలరాజ్,మాజీ సర్పంచ్ చాకలి మొగులయ్య, బలిజ రవి,దస్తయ్య, పాల్గొన్నారు.

అతిథి లెక్చరర్స్ నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నాగర్ కర్నూల్ జిల్లా లో ఉన్న గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల లో ఖాళీగా ఉన్న అతిథి లెక్చరర్ల పోస్టులకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వాయ అధికారి నాగర్జున రావు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మహిళా గురుకుల కళాశాల నాగర్ కర్నూల్ జిల్లాలో పురుషుల డిగ్రీ కళాశాలలో బాటనీ, జ్వాలజీ ,కంప్యూటర్ తదితర సబ్జెక్టులో ఖాళీగా పోస్టులు ఉన్నాయని తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో అభ్యర్థులు 55శాతం మార్కులతో పీజీ పాసై ఉండాలన్నారు. సెట్ నెట్టు పీహెచ్డీ అర్హత గల అభ్యర్థులకు అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థులు ఈనెల 14వ తేదీ లోపు మయూరి దగ్గర ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు ఇవ్వాలని తెలిపారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ- గండీడ్

మండల పరిధిలోని వెన్నచెడ్ మోడల్ హైస్కూల్లో సోమవారం డీసీసీబీచైర్మన్ మనోహర్ రెడ్డి తన బి.ఎంఆర్ ట్రస్టు ద్వారా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ నుగ్రామసర్పంచ్ పుల్లారెడ్డి,బోయిని గోపాల్ బిఎంఆర్ సభ్యుల ద్వారా పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్ ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిధర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం, బిఎంఆర్ సభ్యులు ఇజాజ్ పాషా,చిన్నయ్య,భీమయ్య, బాలరాజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

26 న పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు

నవ తెలంగాణ మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఈ నెల 26 వ తేదీన నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి పల్లాటి తారకం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16 వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుండి నామినేషన్లను స్వీకరిస్తారమన్నారు. 21 సం.లు నిండిన వారెవరైనా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. అనంతరం 26 వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తామన్నారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ - రాజాపూర్

రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామ పంచాయతీలోని బచ్చిరెడ్డికుంటా తండాకి చెందిన కాత్రవత్ దశరత్(42) అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ:జె.రఘునందన్, ఉపసర్పంచ్ బీమ్లా నాయక్, చందర్ నాయక్, బండ శ్రీను, చాకాలి శ్రీను పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని నాన్ చెరువుతండాకి చెందిన జటావత్ సువాలి(55) అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది.ఈ విషయాన్ని యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలియచేయటంతో వారి మృతికి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. అంత్యక్రియలకు ఆర్థిక సహాయంగా 5000/-రూపాయలు బాధిత కుటుంబానికి యువసేన సభ్యుల ద్వారా అందించారు. కార్యక్రమములో ఈద్గాన్ పల్లి ఎంపీటీసీ చాక్లి బాయ్, సర్పంచ్ గోరి రవి నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, రాజాపూర్ మండల్ ఎస్టిసేల్ అధ్యక్షులు పాండు నాయక్, వెంకట్ నాయక్, తాండవాసులు నాయకులు, పాల్గొన్నారు.

వివాహనికి ఆర్థిక సాయం అందజేత

నవ తెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలోని తిర్మలపూర్ గ్రామపంచాయతీకి చెందిన పెరుమాండ్ల యాదయ్య కుమార్తె నవనీత వివాహానికి 10,000/-రూపాయలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహాయన్ని యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, శ్రీనివాసరెడ్డి, నర్సింలు, మల్లేష్, హైమత్, రమేష్, యాదయ్య, కుమార్ ,పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం.

నవతెలంగాణ- బాలానగర్

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల అధ్యక్షురాలు కమల అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు మండల పంచాయతీ విస్తీర్ణ అధికారి మహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సమయపాలన పాటించి సమావేశానికి హాజరు కావాలని కోరారు.

'ప్రభుత్వ యూనివర్సిటీలను ధ్వంసం చేయొద్దు '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీలను ధ్వంసం చేయొద్దని ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇవ్వద్దని వరంగల్ నల్గొండ ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పాలమూరు యూనివర్సిటీలో హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలను అనుమతించడం మరియు యూనివర్సిటీ గ్రాంట్ కమీషన్ ను విదేశీ యూనివర్సిటీలకు అనుమతించడం వలన సింహభాగం ప్రైవేట్ రంగంలోకి వెళ్లిన పరిస్థితి వల్ల ప్రభుత్వ ఉన్నత విద్యారంగం కుచించుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివ్యర్సిటీలలో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది.ఇరవై సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అధ్యాపకులను రెగ్యులర్ చేస్తూ మిగిలిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. యూనివర్సిటీ లకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు చేయాలి.సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి.అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని, అన్ని విద్యాసంస్థల్లోని కాంటాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులర్ చేయాలని లేనిచో మరో పోరాటానికి సిద్ధమవుతానని డిమాండ్ చేశారు..ఈ సమస్యల సాధనకు శాసన మండలిలో ఒత్తిడి తీసుకురావాలంటే,ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై నాకు తోడుగా శాసనమండలికి పాపన్నగారి మాణిక్ రెడ్డ్ గారిని ఎమ్మెల్సీగా గెలిపించి పంపాలని కోరారు.జిల్లాలో ఉన్న డిగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రచారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్.కిష్టయ్య జిల్లా కార్యదర్శులు అజయ్,హేమంత్ కుమార్, పాలమూరు యూనివర్సిటీ అధ్యాపకుల జె.ఏ.సి నాయకులు భూమయ్య,పి.యు.కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నాయకులు రవికుమార్, సుదర్శన్ రెడ్డి,వెంకటేష్ జంగం విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

'శానిటరీ భద్రత నిర్వహణ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతీయ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శానిటరీ భద్రత నిర్వహణ చూస్తున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం వారు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటరీ భద్రత పేషెంట్ సంరక్షణ నిర్వాహణ చూసే బాల్‌నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రం వెంకటయ్య ఏజెన్సీ, బాదేపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం శ్రీ శాంతి ఏజెన్సీ, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సాయి సెక్యూరిటీ సర్వీసెస్ ఏజెన్సీలను తక్షణమే రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ని విస్మరిస్తూ, డిఎంఈ, వైద్య విధాన పరిషత్ చైర్మన్ ఆదేశించిన ఆదేశాలను బేకాతరు చేస్తూ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికుల వేతనాల్లో, పిఎఫ్ ఈఎస్ఐ లలో భారీ కోతలు పెడుతూ కార్మికుల జీవితాలతో ఏజెన్సీ కాంట్రాక్టర్లు చెలగాట మాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఒక్క కార్మికులపై 15,600 ఖర్చు చేస్తుందని ఎందుకు కాను కార్మికునికి 12093 రూపాయలు వేతనం, మూడు వేలకు పైగా పిఎఫ్ ఈఎస్ఐ నేరుగా ఆన్‌లైన్‌లో కార్మికుని ఖాతాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఐదు నెలలు గడుస్తున్న ఏజెన్సీలు వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. మరి దారుణంగా బాలనగర్ సామాజిక ఆరోగ్య కేంద్రం వెంకటయ్య ఏజెన్సీ నిర్వాహకులు కేవలం 7500 నుండి 8000 వరకు మాత్రమే చెల్లిస్తున్నారని పిఎఫ్ ఈఎస్ఐ అతి గతి లేదని అన్నారు, బాదేపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో 9,500, మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సాయి సెక్రెటరీ సర్వీసెస్ ఏజెన్సీ 11000 మాత్రమే ఇస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే విచారణ జరిపి ఏజెన్సీలను రద్దు చేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు రంగయ్య, బాలకోటి, దేవానంద్, యాదయ్య శ్రీను, లోకేష్, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుద్ధం లేని ప్రపంచాన్ని నిర్మిద్దాం

- తెలంగాణ ఉద్యమ నేత, సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

యుద్ధం లేని ప్రపంచాన్ని నిర్మిద్దామని తెలంగాణ ఉద్యమ నేత, ప్రముఖ సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకుడు హనీఫ్ అహ్మద్ తెలిపారు. సోమవారం ఆయన నవ తెలంగాణతో మాట్లాడారు. ఈ ఏడాది భారత్ వేదికగా జీ- 20 దేశాల సమ్మిట్ జరుగుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన మహబూబ్ నగర్ లో "ప్రపంచ శాంతి, యూరోపియన్, సామ్రాజ్యవాద దేశాల యుద్ధకాంక్ష, భారత్ పాత్ర" అనే అంశంపై మీడియాతో మాట్లాడారు. జీ- 20 దేశాల సమ్మిట్ లో పాల్గొంటున్న యూరోపియన్, సామ్రాజ్యవాద దేశాలు యుద్ధకాంక్షతో రగిలిపోతున్న తరుణంలో భారత్ ప్రపంచ శాంతికి కొత్తదారి చూపేలా నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఒకే భూమి ఒకే మానవజాతి అనే సమున్నత లక్ష్యంతో నేటి ప్రపంచ మానవాళి ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సామ్రాజవాద దేశాల యుద్ధ నీతికి భారతదేశ వత్తాసు పలకాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేవలం ఆయిల్ నిక్షేపాలను హస్తగతం చేసుకోవాలనే దురాలోచనతో సామ్రాజ్యవాద దేశాలు వ్యవహరిస్తున్నాయి. ఈ పోరాటంలో సద్దాం హుస్సేన్, గడాఫీ వంటి నేతలు సహా ఇప్పటి వరకు 9 కోట్ల మంది అరబ్ పౌరులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. భూమండలం ఒక కుగ్రామంగా మారినా, ఒకే భూమి-ఒకే మాన వ జాతి - ఒకే భవిష్యత్ అనే నినాదం స్ఫూర్తి దాయకంగా వినిపిస్తున్నా సామ్రాజ్యవాద దేశాల యుద్ధ ఆందోళన కలిగిస్తున్నదని తెలిపారు. భారతదేశం 142 కోట్ల ప్రజల ఉమ్మడి ఆస్తి. దేశ సంపదను జాగ్రత్తగా కాపాడుకుంటూ భారత ప్రజల సంక్షేమానికి సంతోషానికి దేశపాలకులు పాటుపడాల్సిన అవసరం ఉంది దేశాల సదస్సుకు నాయకత్వం వహిస్తున్న భారతదేశం అంతిమంగా యూరోపియన్ దేశాల యుద్ధనీతికి తల ఊపడమే అవుతుంది. యూరోపియన్ దేశాల ఆర్థిక లక్ష్యాలను, యుద్ధ లక్ష్యాలను నెరవేర్చాలనే ఆకాంక్షతో ప్రధాని నరేంద్ర మోడీ వున్నారు. వాస్తవంగా యూరోపియన్ దేశాలు ద్వందనీతితో వ్యవహరిస్తున్నాయి. ఒక ఉదాహరణగా రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని పరిశీలిస్తే ఆ విషయం అవగతమవుతుంది. యుద్ధం ఆపాలని రష్యాను ఆదేశిస్తున్నాయి. అదే సమయంలో ఉక్రేయిన్ కు కావలసిన ఆయుధ సామాగ్రిని సరఫరా చేస్తున్నాయన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో నిరుద్యోగం, విద్య, వైద్యం, ఆరోగ్యం, వాతావరణ కాలుష్యం, జల వనరుల సురక్షిత ఉపయోగం, కోవిడ్ మహమ్మారి తదితర అంశాలపై కులంకుశగా చర్చించి ప్రజలకు మార్గదర్శకమైన నిర్ణయాన్ని తీసుకోవలసిన అవసరముందన్నారు. భారత గడ్డపై జరగబోయే జీ20 సదస్సు అలాంటి చర్చలకు వేదిక వేదికగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రపంచ అశాంతికి మూల కారణమైన యూరోపియన్ దేశాల లక్ష్యాలను నెరవేర్చడం కోసం భారత్ పనిచేయడం తగదన్నారు.రాబోయే ఎన్నికల్లో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని మతోన్మాదులు మళ్లీ అధికారం చేజిక్కించుకొని ఇలాగే ముందుకు సాగితే ఈ దేశంలో సెక్యులర్, లౌకికతత్వం అనే పదాలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. భారత్ అంటేనే శాంతి, సోదర భావం, లౌకికతత్వం కలిగిన విధానాలను ఎలుగెత్తి చాటిన ఘనత ఉంది. పంచశీల సూత్రాలతో స్నేహ హస్తం చాచిన సోదర తత్వం భారత్ సొంతం. అలాంటి గొప్ప వారసత్వాన్ని ఉద్దేశాలను విస్మరించడం భారతదేశ ప్రతిష్టకు అవమానకరం. వీసాలు రద్దయిన నాయకులు నేడు దేశాన్ని ఏలుతున్న దుర్భర పరిస్థితి ఏర్పడింది. అలాంటి నాయకులు అధికారం అనే అవకాశాన్ని అందిపుచ్చుకుని ప్రజా అనుకూల విధానాలతో ప్రేమాభిమానాలు పంచాల్సి ఉంది. కానీ ప్రజావ్యతిరేక విధానాలను, కార్మిక వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అనుసరిస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను హెూల్ సేల్ గా అమ్మేస్తున్నారు. భారతదేశ 142 కోట్ల ప్రజల ఉమ్మడి కుటుంబం. దేశ సంపద ప్రజలందరి ఉమ్మడి ఆస్తి. దేశ సంపదలు కారుచుకుగా కార్పోరేటర్లకు కట్టబెట్టే హక్కు ఎవరిచ్చారు.? ఈ పరిస్థితుల్లో దేశ ప్రజలు శాంతి స్థాపన కోసం ఆలోచించాల్సిన సమయం సందర్భం ఏర్పడిందని భావిస్తున్నానని ఈ సందర్భంగా హనీఫ్ అహ్మద్ స్పష్టం చేశారు.



జాతీయస్థాయిలో టీఎంఆర్‌జేసీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల పీడీ రాధా తెలిపారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారా జిల్లా పాడిగాన్‌లో ఈ నెల 6నుంచి 9 వరకు జరిగిన జాతీయ స్థాయి వాలీబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలకు చెందిన విద్యార్థినులు వర్షిత సాక్షి ,అఖిల లు తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థినులను కళాశాల ఆర్ఎల్‌సీ హవీల రాణి , కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ గౌడ్, అధ్యాపకులు అభినందించారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



వనపర్తి రూరల్ : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అధికారి జాకీర్ హుస్సేన్ సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఉర్దూ మీడియం కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రిన్సిపాళ్లతో జిల్లా అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రాక్టికల్ పరీ క్షలలో ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలన్నారు. విద్యార్థులు సమ యపాలన పాటించాలన్నారు. ఈ సమావేశంలో పరీక్ష కేంద్రాల నిర్వహణ అధికా రులు డీఈసీ మెంబర్స్ ప్రకాశం శెట్టి , శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ



నవతెలంగాణ - వనపర్తి

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని ప్రజల నుంచి దరఖాస్తులు తాకిడి పెరిగింది. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణికి 75 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారుల ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు 6, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 69 అందాయని మొత్తం 75 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల నుంచి అందిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రంలో భాగంగా జిల్లా కేంద్రంలో మాదిరిగానే మండల స్థాయిలో కూడా ప్రతి సోమవారం ప్రజావాణిలో తాహసీల్దారు, ఎంపీడీవోలు దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్.డీ.ఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

కొత్తకోట : బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీకి చెందిన కార్యకర్తలు ఆస్కని రమేష్, సాయికుమార్‌లు గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా తెలంగాణ భారతీయ రాష్ట్ర సమితి నుంచి రూ.2లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేసినట్లు తెలిపారు.స్వయంగా ఎమ్మెల్యే ఆల ఇంటి కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ బీ ఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రమాదంలో మృతి చెందిన టీఆర్ఎస్ కుటుంబాలకు ఆదు కునేందుకు రెండులక్షలు ప్రమాద బీమా ఏర్పాటు చేయ డంతో కుటుంబాలకు కొంత ఆర్థిక ఆసరా లభిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో ఉన్న ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం కంటికి రెప్పలా కాపాడుకుంటుందని పేర్కొన్నారు. ఉద్యమంలోంచి పుట్టుకొచ్చిన పార్టీ భారతీయ రాష్ట్ర సమితి, పేద బడుగు బలహీన వర్గాల, రైతుల పక్షపాతి బీఆర్ఎస్ అని చెప్పారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్, కొత్తకోట మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేశిని విశ్వేశ్వర్, కొత్తకోట మండల పరిషత్ అధ్యక్షురాలు గుంత మౌనిక మల్లేష్, ఉమ్మడి జిల్లా సీడీసీ చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి, ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గిన్నె కొండా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





నిరుపేదలకు అండగా ఉంటా..

నిరుపేదలకు అండగా ఉంటానని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీలోని అంబెడ్కర్ నగర్ కాలనీలో పర్యటించారు. అక్కడ వికలాంగుడైన దాస్ ఇంటికి వెళ్లి అతని స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. నీకు ఎం కావాలి అని ఎమ్మెల్యే అడిగారు. నాకు ఇల్లు కావాలని, ఆర్థిక స్తోమత లేక గోడలవరకు కట్టుకొని వదిలేసిన పూర్తి చేసుకోవడానికి నా దగ్గర డబ్బులు లేవని ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించి తప్పనిసరిగా ఇల్లు కట్టుకోవడానికి రూ.3లక్షల స్కీమ్ నీకు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. అదే కాలనీలో ఇండ్లు లేని నిరుపేదలకు తప్పకుండా అందరికి ఇండ్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే కాలనీకి చెందిన బైక్ మెకానిక్ సురేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంబడి ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో వనపర్తి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు మాస్టర్ కరాటే శేఖర్ తెలిపారు. ఈ నెల 12న హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో అంతర్జాతీయ ఆల్ స్టైల్ కరాటే ఛాంపియన్షిప్ 2023 పోటీలలో కిక్ బాక్సింగ్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రతిభను కనబరిచారని తెలిపారు. ఇందులో రుద్ర విశాల్ సిద్ధు, కీర్తన, రేణుకలు బంగారు పతకాలు సాధించారని తెలిపారు. జయకృష్ణ, కృష్ణ ,చైతన్య మిస్బాలు కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. మల్లేష్ రజిత పథకం సాధించారని వివరించారు. అదేవిధంగా ఓవరాల్ ఛాంపియన్షిప్ కప్‌ను కూడా తెలుసుకుని వచ్చారని తెలిపారు. విద్యార్థుల వెంబడి మాస్టర్ శివకృష్ణలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- జిల్లా ఆస్పత్రిని సందర్శించిన కలెక్టర్



వనపర్తి : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ వైద్యులు, వైద్య సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వనపర్తి పట్టణంలోని ప్రభు త్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశా రు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలెక్టర్ పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యం ఎలా అందుతుందని, భోజన సదుపాయం కల్పిస్తున్నారా లేదా అంటూ రోగులను ప్రశ్నించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో హాజరై వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దండగుడ్ని కఠినంగా శిక్షించాలని ధర్నా




పెబ్బేరు : పెబ్బేరు పురపాలక కేంద్రంలోఆరేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నానికి పాల్పడిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో సుభాష్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ముసలి నుంచి చిన్నారుల వరకు నిత్యం ఎదో ఒక చోట అత్యాచారాలు అగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చి న్నారిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులతో పాటు సీపీఎం, సీపీఐ, ఎంఐఎం, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - ఆత్మకూరు

జిల్లా అంధత్వ నివారణ సంస్థ మహబూబునగర్, కందూరురాంరెడ్డి కంటి వైద్యశాల వారి సహకారంతో మంగళవారం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఉచిత కంటివైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్య సిబ్బంది సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిబిరం ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. వైద్య శిబిరానికి 50 సంవత్సరాలు పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆపరేషన్ అవసరమైన వారికి 15న మహబూబ్‌నగర్ చేస్తారని పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని పట్టణ, పరిసర గ్రామాల, మండలాల ప్రజలు వినియోగించుకోవాలని కో రారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు లేదా ఓటర్ కార్డు ఏదో ఒకటి తీసుకొని కుటుంబ సభ్యుల్లో ఒకరిది ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని కోరారు.

ప్రజావాణికి తొమ్మిది ఫిర్యాదులు



నవ తెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించినటువంటి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి తొమ్మిదిమంది ఫిర్యాదుదారులు వచ్చారు ఫిర్యాదుదారులతో జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతి పరిష్కరించాలని ఆదేశించారు . మూడు భూ సంబంధిత . మూడు భార్యాభర్తలకు సంబంధించి, మూడు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.

సమస్యల సాధనకు ఉద్యమించాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యా నాయక్



పాన్‌గల్ : గిరిజన సమస్యల సాధనకు గిరిజనులు ఉద్యమించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం బాల్యా నాయక్ పిలుపు నిచ్చారు. పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి లిటిల్ స్టార్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గిరిజన సంఘం మహాసభలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బాల్యా నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో పోడుభూముల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం పోడు భూముల సర్వే చేసి పట్టాలు ఇస్తామన్న ప్రభుత్వం నేటికీ పట్టాలు పంపిణీ చేయలేదని అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీనివా సపురం, నాగవరం సర్వే నెంబర్ 200 ,186 సర్వే నెంబర్లు గిరిజనులు 70ఏళ్ల నుంచి సాగు చేస్తున్న 50 కుటుంబాలు 126 ఎకరాల భూమిని ప్రభుత్వం మెడికల్ కాలేజీ పేరుతో ఆ భూమిని లాక్కోవడం జరిగిందని పేర్కొన్నారు. దీంతో ఆ రెండు గ్రామాల గిరిజనులు అడ్డ కూలీలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ హెూటళ్లలో, మేస్త్రీలుగా పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రభుత్వం ఐదు కుంటల భూమి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తా మని ఇప్పటివరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు ఏడాది నుంచి నిధులు కేటాయించలేదని వాపోయారు. గ్రామ పంచాయతీని రెవెన్యూ గ్రామ పంచాయతీగా గుర్తించలేదని గిరిజన బంధు అమలు చేయలేదని, సంక్షేమ పథకాలు జాడకే లేదని, డబల్ బెడ్ రూంలు జాడకే లేదు గిరిజల్లకిచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో 10 అంశాల మీద తీర్మానం చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. మహాసభలో తీసుకున్న అంశాలను సమస్యలను కార్యాచరణ రూపొందించి దశల వారీగా పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, గోవిందు నాయక్ , హరి శంకర్ , సుమ్లా నాయక్, గోవిందు నాయక్, హన్మంతు నాయక్, వెంకటేష్, చిట్టెమ్మ, అనితా, రాధా, మత్రు నాయక్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పరీక్షలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ బాలికల పాఠశాలలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ సంచాలకులు జి ఎం ఎం మధుకర్ మాట్లాడుతూ ఈ పరీక్షలను రెండు సెషన్లుగా విభజించి ఉదయం ఒకటి , మధ్యాహ్నం ఇంకో సెషన్ నిర్వహించడం జరిగిందని డ్రాయింగ్ లోయర్‌లో తెలుగు మీడియం 46 మంది విద్యార్థులకు గాను 12 మంది హాజరయ్యారని తెలిపారు. ఇంగ్లీష్ మీడియంలో 96 మంది గాను 50 మంది హాజరయ్యారని డ్రాయింగ్ హయ్యర్‌లో తెలుగు మీడియం 44 మంది గాను 38 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం లో 39 మంది గాను 26 మంది హాజరైనట్లు వివరించారు. ఆయన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

మాజీ మంత్రికి సన్మానం



నవతెలంగాణ - ఆత్మకూర్

వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి జిల్లెల చిన్నారెడ్డిని మక్తల్ ,ఆత్మకూరు, అమరచింత కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్,పీ. విష్ణువర్ధన్‌రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, అమరచిత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ ,ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షుడు రహమతుల్లా, ప్రస్తుత అధ్యక్షుడు పరమేష్, మాజీ జెడ్పీటీసీ బాలకిస్టన్న, మహేందర్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పీ. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మనస్మృతిని సమర్థిస్తూ అధ్యక్షత వహించడం రాజ్యాంగానికి విరుద్ధం

చిన్నంబావి : మనస్మృతిని సమర్థిస్తూ సభకు అధ్యక్షత వహించడం భారత రాజ్యాంగానికి విగంతం కలిగించి నట్టేనని బహుజన సమాజ్ పార్టీ కొల్లాపూర్ అసెంబ్లీ కార్యదర్శి బొల్లి కుర్మయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేద ధర్మ ప్రచార ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 15న మర్రి కృష్ణ రెడ్డి హిందీ నుంచి తెలుగు అనువాదం చేసిన మనుస్మృతి ప్రాచీన భారత రాజ్యాంగ శిక్ష స్మృతి అనే పేరుతో కేశవ మెమోరియల్ హైస్కూల్ హైదరాబాద్‌లో మనస్మృతి గ్రంథావిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసభకు మహాకవి బృహత్ ద్విసవాసావధాని, మాడుగుల నాగఫణి శర్మ, హమారా ప్రసాద్ నాగలరపు వరప్రసాద్, ధర్మపాల్ ఆర్య, భాస్కరయోగి ,వంశీధీలక్ ప్రభాకర్ శర్మ సోమశేఖర్, వైష్ణ దేవి, కసిరెడ్డి వెంకటరెడ్డి, ఆచార్య మానవ చెన్నప్ప, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడి మనిషిని మనిషిగా చూడని మనుస్మృతి ని సమర్థిస్తూ సభా అధ్యక్షత వహించట సిగ్గుచేటని అన్నారు. సభను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సభను అడుకుంటామని మనుస్మృతి పత్రాలను 15న తగలబెడతామని హెచ్చరించారు.

వైద్యాధికారులకు శిక్షణ



వనపర్తి : పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోయే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడితో పాటు పరీక్షల పట్ల ఆందోళనలను తొలగించాలని వైద్యాధికారులను సైకియాట్రిస్ట్, ఎండీ డాక్టర్ అంబుజా సూచించారు. రాష్ట్ర కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శ్వేతా మొహంతి ఆదేశానుసారం.. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోవు విద్యార్థులకు మానసిక ఒత్తిడి నివారించడం ఎలా అనే అంశంపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు డాక్టర్ అంబుజా ఎండీ సైకియాట్రిస్ట్ ద్వారా సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని నివారించడం ఎలా, దాన్ని గుర్తుంచుకోవడం ఎలా, ఎగ్జామ్ రాయడానికి మానసికంగా సిద్ధం చేయడం ఎలా అనే అంశాలకు సంబంధించి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వైద్యాధికారుల ద్వారా విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించడానికి ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలని,ఆయా సబ్జెక్టుల్లో అవసరమైన మెలకువలను నైపుణ్యాలను నేర్పి భయం వీడేటట్లు చేయాలని కోరారు. అప్పటికి కొంతమంది లోపల మానసిక ఒత్తిడి పరీక్షల పట్ల ఆందోళన కొన్ని ప్రత్యేక సబ్జెక్టుల పట్ల భయం ఉంటుందన్నారు. అలాంటి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గుర్తించి వైద్యాధి కారులకు తెలియజేస్తే విద్యార్థులకు పరీక్షల పట్ల భయం పోగొట్టడానికి అవసరమైన చికిత్స కౌన్సిలింగ్ నిర్వహించ వచ్చని తెలిపారు. కార్యక్రమానికి డాక్టర్ సౌభాగ్యలక్ష్మీ, పీఓ ఎన్ సీడీ, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ శ్రీనివాసులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'కంటివెలుగు'

ఆత్మకూరు : ఆత్మకూరు మండలంలోని మూలమల్ల గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద నిర్వహిస్తున్న కంటి వెలుగు వైద్య శిబిరం కొనసాగుతున్నది. గ్రామంలో ఈ నెల 20వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని ఆరోగ్య సూపెర్వైసర్ ఏ సుదర్శన్‌గౌడ్ తెలిపారు. ఆ తర్వాత జూరాలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నికిత , ఏఎన్ఎంలు నాగలక్ష్మి, నాగమణి , పంచాయతీ కార్యదర్శి యశోద , సంజయ్ జావేద్, సర్పంచ్ ప్రశాంతి రాజు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు , ప్రజలు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ శాఖల సమస్యల పరిష్కారం పై వచ్చిన 33 ఫిర్యాదులను కలెక్టర్ ఉదయ్ కుమార్ స్వీకరించారు.వచ్చిన ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ధరణి సమస్యలపై వచ్చిన 150కి పైగా దరఖాస్తులను జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే దరఖాస్తు దారుని ముందరే కంప్యూటర్లో నేరుగా పరిష్కరించారు.ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రజావాణిలో అదనపు



కలెక్టర్ మోతిలాల్, డీఆర్డిఏ పీడీ నర్సింగరావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ -వంగూరు



వంగూరు మండలంలోని కొండా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహేష్ కు గతంలో యాక్సిడెంట్ వల్ల కుడికాలు తీసేయడంతో పేదరికంతో ఖర్చులకు లేక బాధపడుతూ నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాదులో తన క్యాంపు కార్యాలయంలో మహేష్ కలిసి ఆరిఫిషల్ లెగ్ గురించి వివరించగా, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు వెంటనే స్పందించి మహేష్‌కు ఆర్టిఫిషల్ లెగ్ కుడి కాలుకు అమర్చుకోవడానికి అవసరమయ్యే ఖర్చులు 3.22 వెల రూపాయలు తన నిధులనుంచి ఆర్థిక సహాయం చేశారు..

నేడు జర్నలిస్టుల సమావేశం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

నేడు ఉదయం 7 గంటలకు అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ గువ్వల బాలరాజుతో నిర్వహించు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమావేశమునకు అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అందరు జర్నలిస్టులు విధిగా హాజరుకావాలని అచ్చంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లావుడియా చందు నాయక్ సోమవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టు మిత్రులతో ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు నేడు మంగళవారం ఉదయం ఏడు గంటలకు అచ్చంపేట క్యాంపు కార్యాలయం నందు సమావేశమై ఇండ్ల స్థలాల పంపిణీ విధి .విధానాలుపై చర్చించి, అందరి అభిప్రాయాలను తీసుకుంటారని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు, చారగొండ, ఉప్పునుంతల, అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూర్, అచ్చంపేట ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు తప్పనిసరిగా రాగలరని కోరారు .

మత్సకారులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

బిజినేపల్లి : మత్సకారులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని మత్స్య కార సంఘం మండలాధ్యక్షులు తుమ్మల అల్లోజి అన్నారు. గత వారం రోజులుగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మత్స్యకారుడు వల్ల విసరడంతోపాటు చెరువులో ఈత కొట్టడం మాంజ కట్టడం వంటి పనులు తప్పకుండా వచ్చి ఉండాలని చేపలే జీవనాధారంగా బతికే మత్సకారులకు అన్ని అర్హతలు కలిగి ఉండాలని కోరారు. ఎవరైనా సరే వల విసరడం నేర్చుకోవాలనుకుంటే మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనం దగ్గరికి వచ్చి నేర్చుకోవాలని శిక్షణ ఇచ్చేవారు ఉదయం 8 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్సకార సంఘం మండల కార్యదర్శి బంగారయ్య గ్రామ ఉపాధ్యక్షులు కురుమయ్య నాగర్ కర్నూల్ మత్సకార జిల్లా నాయకులు బంగారయ్య, పృథ్వీరాజ్, చిరంజీవి రాములు, బాలయ్య తదితరులు ఉన్నారు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతును గెలిపించుకుందాం

తెలకపల్లి : ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతును గెలిపించుకుందామని ఎస్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వత్ రెడ్డి అన్నారు సోమవారం మండల పరిధిలోని కేజీబీవీ గురుకుల పాఠశాలలో, కస్తూర్బా పాఠశాల, గొౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టియూటీఎఫ్ బలపరిచిన ఉమ్మడి ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఎమ్మెల్సీ అభ్యర్థి బి భుజంగరావుకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్‌టియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పర్వత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు మామిళ్ళ సుదర్శన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి మండల అధ్యక్షులు సివిశ్వేశ్వర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి శ్రీను జిల్లా నాయకులు నందకిషోర్,ప్రభాకర్, శంకర్, రఘురాం రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి ,జహంగీర్ ,భాష తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

కందనూలు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణ కుమార్ అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దాదాపుగా 10 సంవత్సరాల నుండి కాలి నడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు ఫలహారం అల్పాహారం భోజనం అందిస్తూ సేవ చేస్తున్న శ్రీ లలిత సహస్రనామ సేవాసమితి ఏర్పాటుచేసిన మండపంలో వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ అధ్యక్షులు చిగుళ్లపల్లి జ్యోతి రమణ కుమార్ ఆధ్వర్యంలో మహిళా మణులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా ఇంచార్జ్ వాసా రాఘవేందర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారులు పోలా అర్చన రవికుమార్ లలితా సహస్రనామ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితురాలికి ఆర్థిక సహాయం.

నవతెలంగాణ- కోడేరు

మండల పరిధిలోని జనుంపల్లి గ్రామానికి చెందిన బషీర్ కూతురు గౌషియా బేగంకి వివాహం జరిగి 5 సంవత్సరాలు.తర్వాత భర్త మరణించారు. గౌషియా బేగం కి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భర్త చనిపోయాక గౌషియా కుటుంబం దీన స్థితిలో కి మారిపోయింది. గత కొద్ది రోజుల క్రింద స్కూల్ ఫ్రెండ్స్ 10 తరగతి 2017 బ్యాచ్ స్నేహితులు కలిసి 60,000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా ఆమె కుటుంబానికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఖాదర్, ప్రదీప్ , ఖలీల్, రాజు, శివమ్మ, రాధ, రమేష్, లక్ష్మణ్, శివ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలిండియా మహాసభలకు పి నరసింహ ఎంపిక

నవతెలంగాణ- కోడేరు

అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా మహాసభలకు ప్రతినిధిగా ఎంపికయ్యారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ. ఈనెల 15 నుంచి 18 వరకు పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హౌరా పట్టణంలో జరగబోయే ఆల్ ఇండియా మహాసభలకు ప్రతినిధిగా ఎంపికైన పి నరసింహ ఈనెల 13న హౌరా పట్టణానికి బయలుదేరారు. దేశంలోని వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం కృషి చేయడానికి తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం ఈ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆదానీ కంపెనీల కుంభకోణం పై విచారణ జరిపించాలి

నవతెలంగాణ కందనూలు

దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రభుత్వ రంగ బ్యాంకులను, ప్రజలను, తీవ్రంగా మోసం చేసిన ఆదాని కంపెనీల కుంభకోణంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు ఆదాని కుంభకోణం పైన విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నాగర్కర్నూల్ లోనీ ఎస్బిఐ బ్యాంకు ముందు సిపిఐ జిల్లా సమితి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడుతూ 2014 నాటికి 5వేల కోట్ల వ్యాపారంతో ప్రపంచ ధనవంతుల్లో 609వ, స్థానంలో ఉన్నటువంటి ఆదానీ 2022 సంవత్సరం నాటికి ప్రపంచ ధనవంతుల్లో రెండు, మూడవ స్థానాలకు చేరుకున్నాడు 8 మిలియన్ డాలర్ల నుంచి 140 మిలియన్ డాలర్లకు తన సంపదను ఏ విధంగా పెంచుకున్నడో దేశ ప్రజలకు చెప్పవలసిన బాధ్యత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పైన ఉందన్నారు. ఇప్పటికైనా దేశ ప్రజల పైన ప్రేమ ,దేశ సంపాదన రక్షించాలని ఆకాంక్ష నిజంగా బిజెపి నాయకులకు ఉంటే ఆదాని కంపెనీల వ్యవహారాల పైన సమగ్రమైన విచారణ జరిపి చుటకు జాయింటు పార్లమెంటు కమిటీ గాని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపడానికి నిర్ణయం తీసుకోవాలని బాల నరసింహ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ.వి .వెంకటయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు టి నరసింహ జిల్లా సమితి సభ్యులు మర్యాద వెంకటయ్య బొల్లెద్దుల శ్రీనివాసులు ఏఐటియుసిజిల్లా కార్యదర్శి ఏం శివ శంకర్ డిహెచ్‌పిస్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మీపతి పట్టణ సహాయ కార్యదర్శి కొత్త రామస్వామి ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కేశముల సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుడిపల్లి నిరంజన్,మదిలేటి ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తూము కుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ- కందనూలు

ఆర్థిక సమస్యలు లేకుండా సంతోషంగా ఉండాలంటే ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పరిజ్ఞానం కలిగి ఉండే సిద్ధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. రిజర్వు బ్యాంకు ఆదేశాలతో ఫిబ్రవరి, 13 నుండి 17వ తేదీ వరకు బ్యాంకర్ల ద్వార నిర్వహిస్తున్న ఆర్థిక వారోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పై రూపిందించిన గోడ పత్రికను, బ్యానర్ ను విడుదల చెశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ప్రజలు సరైన ప్రణాళిక లేకుండా రుణాలు తీసుకోవడం, సకాలం లో చెల్లించక ఇబ్బందులకు గురు కావడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా ఋణాలని, లాటరీ అని వివిధ రకాలుగా మోసపోతుంటారన్నారు.ఆర్థిక అక్షరాస్యత ప్రతి ఒక్కరికి



అవసరమని సరైన ప్రణాళిక లేకుండా ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా జిల్లా ప్రజలను ఈ వారం రోజుల పాటు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్, జిల్లాబీసీ. సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ గురుప్రసాద్, ఏపిజివిబి సీనియర్ మేనేజర్ బిజినెస్ అశోక్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా చేపట్టాలి : ఆదనవు కలెక్టర్ మోతిలాల్

నవతెలంగాణ- కందనూలు

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నియ మావళి శుక్రవారం నుండే అమలు లోకి వచ్చినందున నాగర్ కర్నూల్ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా చేపట్టాలని ఆదనవు కలెక్టర్ మోతిలాల్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నియమావళి అమలు పై ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్, స్టాటస్టికల్ సర్వైలియన్స్ , మీడియా మేనేజింగ్ బృందాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా పారదర్శకంగా నిర్వహించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్, స్టాటస్టికల్ సర్వైలియన్స్ ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీ అభ్యర్థి నిర్వహించే ప్రతి సభ్యలు సమావేశాలను వెంట ఉంటూ అన్ని వీడియోలు తీస్తూ చేస్తున్న ఖర్చుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ఓటరుకు చేసే ప్రలోభాలు ఏ రూపకంలో ఉన్న పసిగట్టి పట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో సి. సెక్షన్ సూపరిండెంట్ రవి కిరణ్, ఎంసీసీ నోడల్ అధికారిణి ఉషా, మీడియా మేనేజ్మెంట్ అధికారి సీతారాం, ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో సర్వైలియన్స్, స్టాటస్టికల్ సర్వైలియన్స్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే రైతన్నలకు మేలు : వంశీకృష్ణ

నవ తెలంగాణ - వంగూరు

గతంలో కాంగ్రెస్ పాలనలోనే రైతన్నలకు మేలు జరిగిందని కాంగ్రెస్ నాగర్ కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. సోమ వారం జూడో యాత్రలో భాగంగా వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ రైతన్నల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి పోర్టల్ రద్దు చేయడం



ఖాయమని వారు రైతులకు సూచించారు. పేదలకు డబల్ బెడ్ రూములు దళితులకు మూడెకరాల భూమి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అర్హులైన వారికి రేషన్ కార్డులు వృద్యాప పింఛన్లు నేటికీ ఇవ్వలేదని తమదైన శైలిలో విమర్శించరు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు,ఎంపీటీసీ రమేష్ గౌడ్, వంగూర్ జనార్దన్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గువ్వ శివశంకర్,జంగయ్య,గ్రామ సర్పంచ్ చెన్నయ్య నాయకులు పద్మయ్య,వెంకటనారి, దయాకర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,కాశినాథం, రామస్వామి, శివాజీ,ఉపేందర్, జనార్దన్ రెడ్డి,ప్రవీణ్,శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నారామోని చంద్రశేఖర్ పాల్గొన్నారు.

'ఇంటర్ బోర్డు నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి '

నవ తెలంగాణ కందనూలు

ఈనెల 15వ తేదీ నుండి నిర్వహించబోయే ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు నియమ నిబంధనల ప్రకారం నిర్వహించాలని, నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ జి వెంకటరమణ అన్నారు. ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షల నిర్వహణ సెంటర్ల ముఖ్య కార్యనిర్వాహక అధికారులకు నిర్వహించిన ప్రత్యేక సమావేశం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నిర్వహించి పలు సూచనలు చీఫ్ సూపరింటెండెంట్ లకు నిర్దేశించారు. ఆ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇంటర్ ప్రయోగ పరీక్షలు మూడు స్పెల్స్ లో నిర్వహించబడునని , మొదటి స్పెల్ 15వ తారీకు నుండి 20వ తారీకు వరకు రెండవ స్పెల్ 21 వ తారీకు నుండి 25 వ తారీకు వరకు మరియు మూడవ స్పెల్ 26వ తారీకు నుండి మార్చి 1 వ తేదీ వరకు నిర్వహించబడునని సమయపట్టిక ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు మధ్యాహ్నము 2 గంటల నుండి5 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో నిర్వహించబోయే ప్రయోగ పరీక్షలు స్పెల్ వారిగా విద్యార్థులకు ముందే సమాచారమిచ్చి పూర్తిస్థాయిలో విద్యార్థులు హాజరయ్యే విధంగా సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్ జి వెంకటరమణ, పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు ప్రిన్సిపాల్ ప్రభాకర్ వర్ధన్ రెడ్డి, కమిటీ సభ్యులు జూనియర్ లెక్చరర్ డి.సైదులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు దున్న గోపాల్ రావు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. మాధవి, ప్రభుత్వ జూనియర్ లెక్చర సంఘం ప్రధాన కార్యదర్శి బగవేణి నరసింహులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల చీఫ్ సూపరింటెండెంట్ లు, ప్రభుత్వ సెక్టార్ మరియు ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు.

ఆర్థిక నేరగాడు గౌతమ్ ఆదాని: జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్

నవతెలంగాణ-తెలకపల్లి

ప్రజల సొమ్ముతో చెలగాటమాడిన ఆర్థిక నేరగాడు అదానిని వెంటనే అరెస్ట్ చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూర్య శంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంకు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనంతో దేశ సంపదను కొల్లగొట్టిన ఆర్థిక నేరగాడు గౌతమ్ ఆదానిని తక్షణమే అరెస్టు చేయాలని జైంట్ పార్లమెంట్ కమిటీని నియమించి జరిగిన ఆవు కథ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014లో ఎన్నికల సమయంలో నాది నీతివంతమైన పాలన అని నేను తినను ఎవరిని తిననీయనని చౌకీదారునని చెప్పుకునే అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ తీరా తన అధికార ఎనిమిది సంవత్సరాల కాలం అనంతరం 609 స్థానంలో ఉన్న గౌతమ్ ఆదానిని ప్రపంచ రెండో కుబేరుడుగా రెండో స్థానాల్లో చేర్చిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు.ప్రజల సొమ్ముతో అక్రమంగా మోడీ ఆదాయం నిర్మించుకున్న సామ్రాజ్యమంతా కూలిపోయింది కేవలం పది రోజుల్లోనే 10 లక్షల కోట్ల రూపాయలు ఆవిరిపోయాయని తెలిపారు. బోఫోర్స్ కుంభకోణం కన్నా అతిపెద్ద కుంభకోణం అయినటువంటి ఈ కుంభకోణంపై అన్ని ప్రతిపక్ష పార్టీల తో కలుపుకొని ఒక జాయింట్ పార్లమెంటు కమిటీని నియమించి విచారణ జయించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఎస్బిఐ ఎల్ఐసి బ్యాంక్ ఆఫ్ బరోడా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఇలా అనేక బ్యాంకుల ద్వారా వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకొని ఈరోజు ఆ సంస్థలన్నీటిని రోడ్డున పడేసే పనులు ప్రధాని మోడీ ఆదానిలు చేశారని ఆయన తోయబట్టారు నిరో మోడీ లలిత్ మోడీ అనేకమంది ఆర్థిక నేరగాళ్లు ఎలాగైతే ఈ దేశం విడిచి పారిపోయారు గౌతమ్ ఆదాని కూడా పారిపోయే ప్రమాదం ఉందని అందుకే



అతని ముందస్తు అరెస్టు చేయాలని శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు.అలాగే 2023 24 సంవత్సరాల గాను మొన్న ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో పేదల నోట్లో మట్టికొట్టుతో డబ్బున్న బడా బాబులకు కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసేరకంగా కేంద్ర బడ్జెట్ రూపొందించడం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కార్యక్రమంలో తెలకపల్లి సిపిఐ మండల కార్యదర్శి వేనేపల్లి రవీందర్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేశమోని అంజి పాలేరు గ్రామ కార్యదర్శి దంతుల సీతయ్య పెద్దపల్లి గ్రామ కార్యదర్శి బుగ్గ స్వామి, గౌరారం, లక్ష్మణ్ రావిపాకుల మషన్న, శీను, చెన్నయ్య ,పెంటయ్య ,వేనయ్య పాల్గొన్నారు.

దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

నవతెలంగాణ -కందనూలు

ఎన్నికల సమయంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ కేంద్రంలో బిజెపి పార్టీలు అనేక రకాల హామీలను ఇచ్చి అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచి దళితులను మోసం చేశారని దళిత హక్కుల పోరాట సమితి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి పేర్కొన్నారు. దళిత హక్కుల పోరాట సమితి, ఆల్ ఇండియా దళిత్ రైట్స్ మూమెంట్ జాతీయ కౌన్సిల్ మేరకు పిలుపు మేరకు నాగర్ కర్నూల్ మండల తహసీల్దార్‌కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకొనుటకు, ఎస్సీ/ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం 1989 ని బలోపేతం చేసి అమలు చేయాలన్నారు. దళితులపై నేరాలకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించిశిక్షించబడే విధంగా చర్యలు తీసుకోవాలి. దళిత బంధు పథకం ప్రతి పేద కుటుంబానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారిగా దళిత బంధు ఎంపిక కమిటీ ని ఏర్పాటు చేసి దళిత సంఘాల బాధ్యులను కమిటీ లోకి తీసుకోవాలి. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి భద్రత కల్పించాలి. ప్రత్యేక చట్టం కింద పెళ్లి చేసుకునే వారు వేధింపులకు గురికాకుండా భద్రత ఇవ్వాలి. కేంద్ర బడ్జెట్ లో ఎస్సీ సబ్ ప్లాన్ కు అధిక నిధులు కేటాయించాలి. కొత్త కార్మిక చట్టాలు, కొత్త వ్యవసాయ చట్టాలు మరియు విద్యుత్ సవరణ చట్టం 2020 ని వెంటనే రద్దు చేయాలి. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి కేసు మల్ల సురేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు శివశంకర్ జిల్లా నాయకులు మర్యాద వెంకటయ్య కొత్త రామస్వామి, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు

2నెలల్లో ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లివ్వాలి : బీఎస్పీ

నవతెలంగాణ - కందనూలు

2నెలల్లో పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్. అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డబల్ బెడ్రూమ్ ఇండ్ల కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు గాంధీ పార్క్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ మాట్లాడుతూ 2014 నుంచి నేటి వరకు సీఎం కెసిఆర్ మోసపు మాటలు చెబుతూ, రాష్ట్ర ప్రజలను మభ్య పెడుతూ కాలం వెళ్ళదీస్తున్నారని దుయ్యబట్టారు. 2018 తెరాస ఎన్నికల మేనిఫెస్టోలో పేదలందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని, సొంత స్థలం ఉన్న వారికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం కోసం 5లక్షల నుంచి 6లక్షలు ఇస్తానన్న హామీల అమలు ఏమైందని నిలదీశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఎస్పీ పార్టీకి అధికారం ఇస్తే, రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్పీ నాయకత్వంలో పేద ప్రజలందరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేపించి ఇస్తామని తెలిపారు. అట్లాగే జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ నిన్న స్థానిక ఎమ్మెల్యే ఎంజేర్ పేద యువతీ,యువకులకు పెళ్లిళ్ల చేయడం సంతోషమే అన్నారు. కాకపోతే ఇప్పటి వరకు పెళ్లిళ్లు చేసిన ప్రతి జంటకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2నెలల్లో నియోజ కవర్గం లో పేదలకు డబల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిం చకపోతే, బీఆర్ఎస్ జిల్లా పార్టీ ఆఫీస్ పేద ప్రజ లకు పంచి ఇస్తామని తెలిపారు. అనం తరం బీఎస్పీ జిల్లా ఇంచార్జ్‌లు బిసమోళ్ల యోసేఫ్, అంతటి నాగన్న, జిల్లా కార్యదర్శులు బోనాసి రాంచందర్, కేశపాగ వెంకటేష్, కొయ్యల శ్రీనివాసులు మాట్లాడారు. కార్యక్ర మంలో అసెంబ్లీ అధ్యక్షులు మోత్కురి నాగార్జున, పృథ్వీరాజ్, నాయకులు కళ్యాణ్, మునిస్వామి, మహేష్ యాదవ్, కొట్ర బాలు, పరుశరామ్, ఆనంద్, నాగేష్, రాంచందర్, శివ శంకర్, లక్ష్మణ్, మహేష్, రాజ్, మొగులాల్, వెంకటేష్, సైదులు, బాలానాగులు, నాగార్జున, రాముడు, వెంకట్ రాములు, బాలరాజు పాల్గొన్నారు.

శివ స్వాములకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గౌరీ శంకర్ అధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న శివ స్వాములకు సోమవారం అచ్చంపేట పట్టణంలో పండ్లు పంపిణీ చేసి వారికి శివానుగ్రహం కలగాలని కోరుకుంటూ మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలం దేవస్థానం వరకు సుదూర ప్రాంతాల నుండి శివ స్వాములు, భక్తులకు సేవ చేయడం గొప్ప వరంగా భావిస్తూ పంపిణీ చేశారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర , మాజీ ఎంపీపీ రామనాథం, మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కష్నన్న యాదవ్ , సీనియర్ నాయకులు అంతటి మల్లేష్, సర్పంచ్ రామ్ ప్రసాద్, విజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్, కృష్ణ, ఖాదర్ పాల్గొన్నారు.

సవేరా సేవలు అభినందనీయం : ఎస్పీ

నవతెలంగాణ- కందనూలు

శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు కాలినడకన వెళ్లే శివ స్వాముల కోసం సేవా శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని సవేరా మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ మనోహర్ అభినందించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కాలినడకన నాగర్ కర్నూల్ ప్రాంతం నుంచి శ్రీశైల పుణ్యక్షేత్రానికి చేరుకునే శివ స్వాములు కోసం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ వద్ద ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి, షాహిస్తా న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ముస్లిం మైనార్టీ యువకులు ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంప్, పండ్లు పానియాల వితరణ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ రామేశ్వర్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శివ స్వాముల పట్ల మైనార్టీ యువకుల సేవలు ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ న్యూ లైఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎండి సమీర్, మాడ్రన్ స్వీట్ హౌస్ ముంతాజ్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షుడు బి. వెంకటేష్, కౌన్సిలర్లు ఖాజా ఖాన్, ఎండి. ఇసాక్, బచ్చన్న యాదవ్, వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి పఠాన్ అబ్దుల్లా ఖాన్ , అరబ్బీ పాఠశాల కార్యదర్శి సయ్యద్ రఫీయొద్దిన్ , మెరాజ్ మజీద్ కమిటీ అధ్యక్షుడు ముబీన్ ఖాన్, ఎంహెచ్ఎస్ఎస్ అధ్యక్షుడు నిజాం, సవేరా మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం, టీఎన్జీవో సభ్యులు కరీముల్లా, రామకృష్ణ నాగర్ కర్నూల్ ముస్లిం యూత్ పాల్గొన్నారు.

15న సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఈనెల ఫిబ్రవరి 15న అచ్చంపేట పట్టణంలో నిర్వహించు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 284 వ జయంతి ఉత్సవాలకు బంజారా ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, మహిళలు, భావోజీలు, యువకులు, కుల పెద్దలు అన్ని సంఘాల బంజారా నాయకులు విధిగా హాజరై మన జాతి పండుగగా సేవలాల్ మహారాజ్ని పూజించుకోవాలని సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ కన్వీనర్ ఆర్.శాంతాబాయి లోక్య నాయక్, ఎంపీపీ, అచ్చంపేట సోమవారం పిలుపునిచ్చారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ- తెలకపల్లి



గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు బిక్షాటన చేశారు ఈ సందర్భంగా జిపి యూనియన్ జిల్లా కార్యదర్శి సైదులు మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్ వేతనాలతో పాటు, పిఎఫ్, ఈఎస్ఐ, మాస్కులు ఐడెంటి కార్డ్స్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కార్మికులకు దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం స్టేట్ కమిటీ సభ్యులు పాలకుర్తి నుంచి పట్నం 17 రోజులపాటు చేస్తున్నటువంటి పాదయాత్రకు మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 15 తారీకు నాడు కార్మిక సమస్యల పరిష్కరించాలని కొల్లాపూర్ ఎక్స్ రోడ్డు టు కలెక్టరేట్ కార్యాలయం వరకు జిల్లా వ్యాప్తంగా కార్మికుల పాదయాత్ర నిర్వహిస్తామని అన్నారు ఫిబ్రవరి 19, 20 న పాలకుర్తి టు పట్నం వస్తున్న పాదయాత్రలో నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ అధిక సంఖ్యలో పాల్గొనాలని, హైదరాబాదులో పాదయాత్ర ముగింపు ఫిబ్రవరి 28 తారీకు నాడు జిల్లాలో ఉన్న అందరు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకట లక్ష్మయ్య మండల కోశాధికారి పర్వతమ్మ మండల సహాయ కార్యదర్శి రాజు రాములు పరశురాములు శివ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి :ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

సోమవారం పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను చట్ట ప్రకారం వెంటనే పరిశీలించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశించారు. భూ తగాదాలకు సంబంధించిన సమస్యలు కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు ఎస్పీ సూచించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో సంబంధిత అధికారులకు సూచించారు.

నవతెలంగాణ

గద్వాల, నారాయణపేట

4

మంగళవారం 14 ఫిబ్రవరి 2023

సేంద్రియ ఎరువులను వాడాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

రైతులు తాము పండించే పంటలకు పెస్టిసైడ్ వాడకుండా సేంద్రియ ఎరువులను ఉపయోగించి సాధ్యమైనంతవరకు సేంద్రియ పురుగుమందులు వాడుతూ పంటలు, కూరగాయలు పండించాలని కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో అడ్వాంట కంపెనీ వారి సహకారంతో జిల్లా అధికారులకు నాణ్యమైన కూరగాయల విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూరగాయల పంటలకు పెస్టిసైడ్లు పురుగు మందులు చల్లడం వల్ల వాటిని తింటున్న ప్రజలు ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు ,క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు సైతం వచ్చే ప్రమాదాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పురుగులమందు వాడని కూరగాయలు మనకు దొరికిన కాస్త స్థలంలోని పండించుకుని తినాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు 12 రకాల కూరగాయ విత్తనాలను కలెక్టర్ అందించారు. జిల్లా అధికారులు తమ పేరటిలో సహజ వ్యవసాయ విధానాల ద్వారా కూరగాయలు సాగు చేసి కాలుష్యరైత ఆరా ఉత్పత్తి చేసి ఆరోగ్యంగా ఉండాలన్నారు. రూ.39 వేలు విలువచేసే 12 రకాల కూరగాయల కిట్లను 100 మంది జిల్లా అధికారులకు అడ్వాంట కంపెనీ సహకారంతో అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, సర్వే ల్యాండ్ అండ్ రికార్డ్ అధికారి గిరిధర్, జిల్లా అధికారులు మురళి, రాజ్ కుమార్, నరేందర్, యాదగిరి, ఏవో నర్సింగ్ రావు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్‌ను సరఫరా చేయాలి : ఏఐపీకేఎస్

నవ తెలంగాణ - ఊట్కూర్



వ్యవసాయానికి 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ బిజ్వార్ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు , ప్రజలు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా రైతులు సబ్ స్టేషన్ ఎదుట బైఠాయించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని నినదించారు. అఖిల భారత ప్రగతిశీల రైతు జిల్లా కమిటీ సభ్యులు జీ. వెంకట్ రెడ్డి, పాతపల్లి సర్పంచ్ జీ. కృష్ణయ్య, పీవై ఎల్ నాయకులు సిద్ధా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ బోర్లా కింద రబీలో వరి, వేరుసెనగ కూరగాయలు,పండ్ల తోటల సాగు చేసు కున్నారని పేర్కొన్నారు. విద్యుత్ కోతలు విధించడంతో సాంకేతిక కారణాలవల్ల తరచుగా పంపుసెట్లు కాలిపోతున్నాయని అన్నారు. ఇలాగే కొనసాగితే పంటలు ఎండిపోయి దిగుబడి తగ్గి నష్టం వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి ఉచితంగా 24 గంటలు ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి విద్యుత్ నష్టాలకు కారణం కేంద్రంపై నెట్టివేస్తున్నారన్నారు. కేంద్రం లో మోడీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నదన్నారు. రైతులు నిర్వహిస్తున్న ఆందోళనకు సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి సలీమ్ , నరసింహ, బిజ్వార్ ఉపసర్పంచ్, పీ. నరసింహులు మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు హనుమన్న ,ఆశప్ప, భాస్కర్, మాదారం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ - ఊట్కూర్

ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన పెద్దపొర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నర్సింహులు, బాలప్పను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , సింగల్ విండో అధ్యక్షులు బాల్ రెడ్డి , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నారాయణరెడ్డిలతోపాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలోని పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం డైరీ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ విజయకుమార్ జెడ్పీటీసీ బస్సు శ్యామల హనుమంత నాయుడు తాహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో చెన్నయ్య , సింగల్ విండో చైర్మన్ వెంకటేష్ హాజ రై ఆవిష్కరించారు. కార్యక్రమంలోని పంచాయతీ కార్యాల సంఘం ఉప అధ్యక్షులు ఎండీ ఖాజామీర్, ప్రధాన కార్యదర్శి వెంకట్ నారాయణ , జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాగోపాల్ , జిల్లా కోశాధికారి ప్రదీప్ , గట్టు మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు సహకరించాలి : ఎంపీపీ



గట్టు : విద్యకు అందరూ సహకరించాలని ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. సోమవారం గట్టు మండలం కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో ఎంపీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొని మాట్లా డారు. అనంతరం జెడ్పీటీసీ బస్సు శ్యామల మాట్లాడుతూ ఎండాకాలం ప్రారంభమవుతున్నది కనుక అధికారులు ప్రతి గ్రామంలోని అందుబాటులో ఉండాలన్నారు. గ్రామస్తులకు నీటి సౌకర్యం ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. సీసీ రోడ్లు 15 రోజుల్లో వేస్తేనే బిల్లులు వస్తాయన్నారు. కార్యక్రమంలోని ఎంపీడీవో చెన్నయ్య, తాహసీల్దార్ రవికుమార్ , సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, అధికారులు , పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు , సర్పంచులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ఓబులోనిపల్లి గ్రామంలో రెండోవిడుత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంలో స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించారు. కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేసుకున్న వృద్ధులను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల తరగతి గదులను పరిశీలించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా తెలంగాణ రాష్ట్రం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా మొదటి విడత కంటి వెలుగు ఆగస్టు 15 2018 సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందన్నారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం జనవరి 18న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఖమ్మం నియోజకవర్గం లో ప్రారంభమైనదని చెప్పారు. కంటి పరీక్షలతో పాటు ఉచితంగా మందులు , కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ పరుశురాముడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు జాకీర్, భీమ్ రెడ్డి, నాగన్న విజయ్ రెడ్డి, పాండు, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

బస్తీ దవాఖానలో రాళ్లు విసిరిన ఆకతాయిలు

ధరూర్ : గద్వాల పురపాలక సంఘ పరిధిలోని 24వ వార్డులో బస్తీ దవఖానాలో కొందరు గుర్తు తెలియని ఆకతాయిలు రాళ్లు విసిరార. బస్తీ దవాఖాన అద్దాలు పగులడం, రాళ్లు దవాఖానలో పడ్డ ఫోటోలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే బస్తి దవాఖానకు ఉన్నటువంటి జాలి, కిటికీలు అద్దాలు పగలగొట్టారు. ఆకతాయిలు పై పోలీసు అధికారులు చర్యలు తీసుకొని 24 వార్డులోని బస్తి దవాఖాన పరిసర ప్రాంతాలలో పోలీస్ అధికారులు పెట్రోలింగ్ చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



గట్టు : మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ విజయకుమార్, జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు సోమవారం భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎంజీఎన్ఆంఈజీఎస్ నిధుల నుంచి మిట్టదొడ్డి గ్రామపంచాయతీకి మంజూరైన పది లక్షలతో ఈ సీసీరోడ్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వాహణ ముఖ్యమైందన్నారు. గ్రామానికి రోడ్లు గ్రామాభివృద్ధిని దిశా నిర్దేశం చేస్తాయని అన్నారు. గట్టు మండలంలోని 10 గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు కోటి రూపాయలు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మిగిలిన గ్రామాలకు కూడా సీసీరోడ్లు మంజూరు చేయిస్తామని అన్నారు. ఈ సీసీ రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మిట్టదొడ్డి సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు ఎసేపు, ఇంజలి తిమ్మప్ప, నాగన్న గౌడ్, రాజేష్,ఆనందరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా ప్రాణం ప్రజా సేవే నా లక్ష్యం

-ఉప్పల చారిటబుల్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజలకు బంతి చేయాలనే సంకల్పంతో ముందుకి అడుగు వేస్తే ఎవరు ఆపలేరు. మనకు తోచినంత కుదిరినంతగా సహాయం చేయడం మొదలు పెడితే అదే పది వేలు. మన ప్రయత్నం చిన్న వర్షపు చుక్కల్లాగా ప్రారంభమై అనంత సాగరవంతగా విస్తరించాలి. సమయంలో సమాజానికి న్యాయం జరగాల్సిన విషయంలోనూ ఎక్కడ రాజీపడరాదు. ప్రజల కొందాల్సిన సంక్షేమ పథకాలు ప్రజాప్రతినిధులు అధికారులు నిజమైన లబ్దాలకు అందేలా కృషి చేయాలి. ఇప్పుడు నేను చేస్తున్నది అదే. మీ ప్రేమాభిమానులకు అదే కుమారి.

సేవకు మారుపేరుగా నిలిచిన ఉప్పల వెంకటేష్ అనేక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు . ప్రధానంగా పేదోళ్లకు సొంతింటి కల సహకారం చేయడానికి పూనుకున్నాడు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఏ సంస్థ చేయని విధంగా తలకొండపల్లి మండలంలో వెయ్యికి పైగా ఇండ్లు నిర్మించారు. దీంతో నిరుపేదలు సొంతిల్లు నిర్మించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

పేదల చదువు కోసం : తలకొండపల్లి మండలంలో పేదరికంతో చదువుకు దూరంగా ఉన్న వారిని చేరదీసి విద్యాభ్యాసానికి సహకరిస్తున్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే ఉద్దేశంతో తల్లిదండ్రులు లేని వరు ఆర్థిక స్థోమత లేని వారిని గుర్తించి కేజీ నుండి పీజు వరకు ఉచితంగా చదివిస్తూ తన ఉదాహరణ చాటుకుంటున్నారు. ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లిలో డిగ్రీ మరియు పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారు చేయుటతో చదివిన ఎంతోమంది పేదలు



నేడు ఉన్నత స్థానంలో ఉన్నారు విదేశాల్లోనూ మంచి జీవితం గడుపుతున్నారు.

మూడు వేల ఆర్థిక సహాయం : ఏదైనా కారణం చేత కుటుంబంలో భార్య లేక భర్త చనిపోతే వారి కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ముఖ్యంగా అనాధ కుటుంబాలను తీరదిస్తూ 3000 రూపాయలు అందిస్తున్నారు. ఇప్పటివరకు 5000 మందికి పైగా ఈ ఆర్థిక సహాయం అందింది. చనిపోతే చావు ఖర్చులు లేని వారు అనేక మంది ఉన్నారు. వీరికి అందిస్తున్న సహాయం వల్ల ఉప్పల వెంకటేష్ పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అంబులెన్స్ ఏర్పాటు : ప్రాణ రక్షణ కోసం ప్రస్తుత సమాజంలో అంబులెన్స్అవసరం ఎంతైనా ఉంది. అందుకే తలకొండపల్లిలో 25 లక్షల రూపాయలతో అంబులెన్స్ ఏర్పాటు చేయించారు. దీనిని 108 సేవల నిమిత్తం వైద్య రంగానికి అందజేశారు. బ్లడ్ క్యాంపు ల ద్వారా అనేకమందికి రక్తం ఇచ్చి ప్రాణదాతలు అయ్యారు.

దేవాలయాల నిర్మాణం కోసం : కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో అనేక దేవాలయాలను పునర్నిర్మించారు. కొత్త దేవాలయాలను సైతం నిర్మించారు. వందలాది దేవాలయాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఇందులోనూ తన ఔదార్యాన్ని చాటుకున్నారు.



ఎక్కడో ఉన్న దేవాలయాలకు పోలేని పేదలు ఇక్కడే దైవదర్శనం చేసుకునే విధంగా దేవాలయాలు నిర్మించారు. తలకొండపల్లి మండల కేంద్రంలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని రెండున్నర కోట్లతో నిర్మించారు ప్రజల సౌకర్యార్థం కళ్యాణమండపం దానికి అనుసంధానంగా భోజనశాలలను నిర్మించారు.

తాగునీటి కోసం శుద్ధ జలాలు : మనకు వస్తున్న రోగాలలో నూటికి 90 శాతం మందికి కాలుష్య జలాల వల్లనే అనేక రోగాలు వస్తున్నాయి. ముఖ్యంగా తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఫ్లోరైడ్ రహిత తాగునీటిని అందించడం కోసం మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయించారు. దీని ద్వారా అనేకమంది పరిశుద్ధమైన నీటిని తాగుతున్నారు. శుద్ధ జలాలు ఇవ్వడం వల్ల అనేక రోగాల నుండి ప్రజలు దూరంగా ఉంటున్నారు. నీటి ఎద్దడి ఉన్న అనేక గ్రామాల్లో పోరుబావులు తవ్వించి దాహార్తిని తీర్చారు.

ఉపాధి కోసం : నిరుద్యోగులు అనేకమంది ఉపాధి లేక ఆర్థికంగా కృంగిపోతున్నారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. వ్యాపారాలు చేసుకునే వారికి సొంత డబ్బులతో కొన్ని యూనిట్లను పంపిణీ చేసి ఆదుకున్నారు.

అమ్మకోసం: జన్మనిచ్చిన అమ్మకోసం ఎంత చేసిన తక్కువే. అందుకే ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అమ్మ యొక్క ప్రాధాన్యతను తెలియజేసేందుకు వినూత్నమైన కార్యక్రమాన్ని తీసుకున్నారు. అమ్మ పాదపూజ పేరుతో బిడ్డలు అమ్మ పాదాలను కడిగే విధంగా ఓ కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా అనేకమంది ఆలోచన చేసే విధంగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.

తాను జడ్పీటీగా..

తన పోరాటపటముతో జెడ్పి సమావేశాల్లో అనేకసార్లు పూర్తిగా పాడైపోయిన తలకొండపల్లి మండల రోడ్డు గురించి లేవనెత్తి రోడ్డు బాగు కోసం సుమారు నాలుగు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించారు. తలకొండపల్లి మండల పరిధిలో ప్రతి గ్రామంలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయించారు. జెడ్పి సమావేశాలు ఏ గాక మండల సమావేశాలలో ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకురావడంలో పూర్తిగా విజయవంతం అయ్యారు. ఇంకా అనేక అభివృద్ధి పనుల కోసం పట్టుపట్టి నిధులు మంజూరు చేయించారు. జడ్పీ నిధులతో తలకొండపల్లి మండలంలోని దాదాపుగా అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేయడం మంచినీటి మరియు డ్రైనేజీ ఏర్పాటు చేయడం వీధి దీపాలను ఏర్పాటు చేయించడంలో సఫలమయ్యారు.

మీ వాడిగా వస్తున్న ఆదరించండి

నేను నిత్యం ప్రజా సేవకు అంకితమై పని చేస్తున్నాను. చిత్త శుద్ధితో పనిచేయడం ద్వారానే ఈ మండల ప్రజలు ఆదరించారు. ఇంకా విస్తృతమైన సేవలు అందించడానికి నాకు ప్రజాప్రతినిధిగా గెలిస్తే మరింత ఉత్సాహం ఉంటుంది. రెట్టింపు బలం వచ్చే విధంగా ఈ నియోజకవర్గ ప్రతినిధిగా ఎమ్మెల్యేకు అవకాశం కల్పించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కోరుతున్నాను.

ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగణ - ధరూర్

ప్రజా ఫిర్యాదులను తాహసీల్దార్ల పరిదిలో పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు , తాహసీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు 75 ప్రజా ఫిర్యాదులు సమర్పించారని పేర్కొన్నారు. వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై 69 , ఆసరా



పెన్షన్లు 5, ఎలక్ట్రిసిటీ 1, ఇరిగేషన్ , వికలాంగుల శాఖ మరియు ఇతర సమస్యలకు సంబంధించి 6 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ధరూర్, ఐజ ,మల్దకల్, ఆలంపూర్, ఉండవెల్లి, రాజోలి, మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా సంబంధిత మండల తాహసీల్దర్లతో మాట్లాడి ఆన్లైన్ రికార్డు చెక్ చేసి రిపోర్ట్ పంపించాలని ఆదేశి ంచారు. డిసెంబర్ వరకు వచ్చిన ధరణి కి సంబంధించి దర ఖాస్తులు పెండింగ్ ఉంచకుండా మీ మీ పరిదిలో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశి ంచారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధి కారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపుర్వ చౌహాన్ , ఆర్ డీఓ రాములు ఏవో యాదగిరి , సుపరింటేన్డెంట్లు రాజు, పాల్గొన్నారు

అప్రకటిత విద్యుత్ కోతలను ఎత్తివేయాలి : ఏఐపీకేఎస్

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

వ్యవసాయ రంగానికి విద్యుత్ కోతలు విధిస్తూ రైతాంగానికి నష్టం కలిగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని విద్యుత్ డివిజనల్ కార్యాలయం ముందు అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి బీ. నారాయణ, ఉపాధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం గత 15 రోజుల నుంచి అప్రకటిత విద్యుత్ కోతలు విధిస్తూ రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇకనైనా సంబంధిత విద్యుత్ అధికారులు అప్రకటిత విద్యుత్ కోతలు విధించకుండా రైతులకు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో విద్యుత్ డివిజనల్ అధికారి సంజీవరెడ్డికి వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలోపీవై ఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కాశీనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,ఉపాధ్యక్షులు వెంకట్రాములు, హాజీ మలంగ్, రైతు సంఘం జిల్లా నాయకులు ఏ. రాములు, సుభాష్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి నర్సింలు, జిల్లా సహాయ కార్యదర్శి సలీం, సాయిలు, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఎదుట సీపీఐ ధర్నా.

నవతెలంగణ - ధరూర్

హిండెన్ బర్గ్ ఆధాని సెర్ మార్కెట్ లో రూ.10లక్షల కోట్లు మాయమైన సంఘటన పై మోడీ ప్రభుత్వం సమగ్ర విచారణకు కమిటీ వేయాలని డిమాండ్ చేస్తూ.. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు సోమవారం గద్వాల జిల్లా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ముందున్న ఎస్బీఐ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు మాట్లాడుతూ ఆధాని నిజమైన పెట్టుబడులు లేకుండా సట్ట వ్యాపారం (స్టాక్ మార్కెట్) ద్వారా నిర్మించబడినటువంటి భ్రమలో ఉన్నటువంటి సామ్రాజ్యమని అన్నారు. హెడేన్ బర్గ్ విడుదల చేసిన నివేదిక తదుపరి ఆదాని సంపాదన గుట్టంతా బయటపడిందని,నరేంద్ర మోడీ అండదండలతో ప్రపంచంలోనే రెండవ కుబేరుడుగా ఎదిగిన ఆదాని, అవినీతితో నిర్మించిన సామ్రాజ్యమే ఆదాని ఆర్థిక సామ్రాజ్యాం మని సిపిఐ జిల్లా కార్యదర్శి విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగన్న సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆశన్న, జమ్మయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కర్రెప్ప, ఏఐవైఎఫ్ సీపీఐ జిల్లా నాయకులు సత్యరాజు, పరమేష్, దేవన్న, అయ్యన్న నాయుడు, నాయకులు రాధాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో జరుగుతున్న పీటర్ ఛానల్ పనులను సోమవారం ఎంపీడీవో కాళ్లప్ప పరిశీలించారు. పని ప్రదేశంలో ఎంత మంది ఉన్నారు.. పనిచేసే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు . ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పనులు కొనసాగించాలన్నారు. గ్రామంలో అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీఓ ఎల్లయ్య , ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్, కూలీలు పాల్గొన్నారు.

అదనపు జడ్జీకి శుభాకాంక్షలు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ కు అదన జిల్లా జడ్జిగా వచ్చిన ఆర్ శ్రీదేవి కి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జిల్లా అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు.

13నుంచి అక్షరాస్యత వారోత్సవాలు

ధరూర్ : భారత రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించే అక్షరాస్యత వారోత్సవాలు ఫిబ్రవరి 13 నుండి 17 కు సంబంధించిన పోస్టర్లను సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ ఆర్డీవో రాములు, ఎల్ డి ఎం అయ్యాపు రెడ్డి ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేరాలను తగ్గించాలి

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో నేరాలను యాక్సిడెంట్ తగ్గించాలని జోన్ 7 జోగులాంబ డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ అన్నారు. ఈ సోమవారం జిల్లా ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నందు నేర సమీక్షా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ సిబ్బంది నిజాయితీగా పనిచేయుటకు పర్యవేక్షించాలి, సిబ్బంది ఎవరైనా చెట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడినట్లైతే తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి శ్రీ కే.నరసింహ రాములు డీస్పీ లు మహేష్, వెంకటరమణ రెడ్డి, మధు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న పాదయాత్ర

మరికల్ : మండల పరిధిలోని చిత్తనూరు గ్రామంలో సోమవారం మూడవరోజుగా ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర కన్మనూర్ గ్రామం నుంచి ప్రారంభమైంది. కన్మనూరు లో కాంగ్రెస్ పార్టీ సభ్యులు విజయరెడ్డి పాదయాత్రను కండువా ఊపి ప్రారంభించారు. కన్మనూరు, ఎక్లాస్పూర్ జిన్నారం ,మము ప్రధాన వీధుల గుండా,ప్రజలను వ్యక్తిగతంగా కలిసి కంపెనీ ద్వారా కలిగే నష్టాలను గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులు వివరించారు. మండలంలోని వివిధ గ్రామాలలో పాదయాత్ర చేరుకొని గ్రామంలోని ప్రజలను కలిసి కంపెనీకి వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరం ఉందన్నారు. పాదయాత్ర గ్రామాలలో గ్రామపంచాయతీ దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిన్నారం గ్రామ ప్రజలను పాదయాత్రలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న మాట్లాడారు. ఇతను విత్తనాల కంపెనీ రద్దుకయ్యి పోరాడాలని పిలుపునిచ్చారు. ఇథనాల్ కంపెనీ



ద్వారా జరుగుతున్న నష్టాలను, జరగబోయే కష్టాలను ప్రజలకు వివరించారు. ధనవంతులకు, పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నదని చట్టాలను తెస్తు న్నారని అందులో భాగంగానే చిత్తనూరులో ప్రజాభిప్రాయ సేకరణకు ఆస్కారం లేకుండా కంపెనీ ఏర్పాటు జరుగుతుండడాన్ని ప్రజలు ప్రజా స్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహాదేవ్ , మాట్లాడుతూ కంపెనీని రద్దు చేసే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ ప్రజలతో మమేకమై పోరాడుతుందని తెలిపారు. చిత్తనూరు యువకమండలి సభ్యులు మురళి, దేవేందర్ రెడ్డి చింతలయ్య , మాట్లాడుతూ కాలుష్యకారక కంపెనీకి వ్యతిరేకంగా పోరాటం తప్ప వేరే మార్గం లేదని అది రద్దు చేసే వరకు పోరాడవలసిన పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు నాగరాజు , యువకుమండలి నాయకులు మురళి , ఈ కార్యక్రమంలో చిత్తనూర్ యువకమండలి, చిత్తనూర్ రైతు మండలి, ఎక్లాస్పూర్ రైతుమండలి, ఇత్తనాలు వ్యతిరేక పోరాట కమిటీ సభ్య సంఘాలు, బాధిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. జిన్నారం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నినాదాలు ఇవ్వడం జరిగింది . పాదయాత్ర అక్కడినుండి బండ తండా ,నుండి బండమీద తండా మీదుగా ఇబ్రహీంపట్నం చేరుకున్నది. అక్కడి నుంచి మరికల్ వరకు పాదయాత్ర చేరుకున్నది. ఈ కార్యక్రమంలో వెంకట్ రాములు , సుదర్శన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్ ,ఆలిండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ,రామచంద్రయ్య, మణి వర్ధన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ,సిపిఎం కార్యదర్శి వెంకటేష్ ,వివిధ గ్రామ ప్రజలు, రైతులు, రైతు సంఘాలు ,మరికల్ భూసంరక్షణ కమిటీ సభ్యులు, మహిళలు, ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఎస్పీకి వినతి

నవతెలంగాణ - గట్టు / ధరూర్

జిల్లాలోనీ ప్రతీ పోలీస్ స్టేషన్లలో ఎస్సీ ,ఎస్టీ ,పీఓఏ, పీసీఆర్ చట్టం అమలు చేసి ప్రజలకు చట్టాల అవగాహన కల్పించి న్యాయం చేయాలని ఎస్పీకి సభ్యులు వినతి పత్రం అందజేశారు. సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాకు నూతనంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కే సృజనకి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాచర్ల ప్రకాష్, మల్లెపోగు మనిరాజు మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో ఎస్సీ ఎస్టీ ప్రజల ఫిర్యాదులు అందిన వెంటనే కేసులు నమోదు చేయడం లేదని జాప్యం జరుగుతుందన ఎస్సీ ఎస్టీ ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిర్యదులను కాలయాపన చేసి బలవంతపు రాజీలు చేపించి , ఎస్సీ ఎస్టీ కేసులను తప్పు దారి పట్టిస్తున్నారని, నేరం జరిగిన కూడా నేరస్థులను రిమాండ్ చేయడం లేదన్నారు. బాధితులకు న్యాయం, కేసులలో జాప్యం లేకుండా నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొరివిపాడు మధు, బుడిధపాడు ప్రతాప్‌లు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవ తెలంగాణ - ఊట్కూర్



పెద్ద పోర్ల గ్రామానికి బస్సు సౌకర్యా కల్పించాలని పీడీఎస్‌యూ అధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ , హనుమంతు మాట్లాడుతూ మండలంలోని పెద్ద పోర్ల గ్రామంలో దాదాపుగా 70 మంది విద్యార్థులు చదువుకునేందుకు నారాయణపేట, మక్తల్ వివిధ పట్టణాలకు నిత్యం వెళ్తున్నారని అన్నారు. దీంతో విద్యా ర్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఇదే విషయాన్ని చాలా సార్లు నారాయణపేట ఆర్టీసీ బస్ డిపోలో డీఎంకు వినతి పత్రాలు అందజేసి నప్ప టికీ ఎట్లాంటి ఉపయోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెద్ద పోర్ల గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని మక్తల్ శాసనసభ్యులు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బశ్వరజ్ , శివ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ల పట్టివేత

నవతలంగాణ- ధరూర్

గద్వాల్ ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఐదు మట్టి ట్రాక్టర్లను గద్వాల రెవెన్యూ అధికారులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గద్వాల తాహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గద్వాల పట్టణ పరిధిలోని వజ్రాల గుట్ట నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించి ఐదు మట్టి ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అక్రమంగా మట్టి తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


సీఎం సహాయ నిధి చెక్కుందజేత

నవతెలంగాణ - గట్టు/దరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోనిపెంచికలపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. శిరీష రూ.18000లు,శకుంతలమ్మా బస్వారాజుకు రూ.18000కు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండ్ల కృష్ణోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామానికి చెందిన లబ్ధిదారులు వనజ చికిత్స నిమిత్తం కీ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.56,000ల చెక్కును అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పెంచికలపాడు బీఆర్ఎస్ హనుమంత్ రెడ్డి, మల్లెందొడ్డి సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంగడి బస్వారాజు, కురుమన్న, మండల అధ్యక్షులు సంగాల రాముడు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ఎంపీపీ రాజారెడ్డి, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్ గౌడ్‌లు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ - గట్టు



మండలంలోని మిట్టదొడ్డి స్టేజ్ దగ్గర అదుపుతప్పిన కర్ణాటక బస్సు.. ఐజ నుంచి రాయచూర్ వెళ్తున్న బస్సు సోమవారం మధ్యాహ్నం మిట్టదొడ్డి స్టేజ్ సమీపంలో స్టీరింగ్ విరిగిపోయింది. దీంతో అదుపుతప్పి పొలాలలోకి దూసుకెళ్లింది. ప్రమాదవశాత్తు ఎవరికి ఏమి కాలేదు.. డ్రైవర్ చాకచక్యంగా నడపడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగలేదని బస్సులోని ప్రయాణికులు అంటున్నారు. బస్సులో దాదాపు 40 మందికి పైగా ప్రయాణిస్తున్నారు . అందులో ఎవరికి ఏమి కాలేదు. తృటిలో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు అంటున్నారు.